రాష్ట్రంలోనే భయంకరమైనది ఫోన్ ట్యాపింగ్

ఈ కేసులో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవి నాటకాలు
గ్రామాల్లో బీసీ, యువ నాయకత్వానికి ప్రాధాన్యం : కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోనే అతి భయంకరమైనది ఫోన్ ట్యాపింగ్ కేసు అనీ, ఈ కేసులో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలాడుతున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. బీజేపీ నేతలు, తమ పార్టీ కార్యాలయ సిబ్బంది, సోషల్‌మీడియా వింగ్‌లోని వారి ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పలు అంశాలను తెరపైకి తెస్తోందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలను, కాంగ్రెస్ ప్రభుత్వమిచ్చిన గ్యారంటీలు, హామీలను నెరవేర్చకుండా వైఫల్యం చెందిన విషయాలను ప్రజలకు వివరించి చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామ, మండల, జిల్లా కమిటీల్లోని నూతన నాయకత్వం ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు. స్థానిక సంస్థలపై మండలాలు, జిల్లాల వారీగా వర్క్‌షాపులు నిర్వహించాలనీ, నూతన నాయకత్వానికి పార్టీ సిద్ధాంతంపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు, బహుజన వర్గాల నుంచి, రైతు కుటుంబాల నుంచి, యువత నుంచి కొత్త నాయకత్వాన్ని తీసుకురావాలని నొక్కి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామని మరోమారు స్పష్టం చేశారు. మోడీ సర్కారు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. తెలంగాణలో ఒకేసారి 42 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామనీ, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఇలా చేయలేదని తెలిపారు. అనేక మంది నాయకులు బీజేపీలో చేరడానికి ముందుకొస్తున్నారనీ, వారందరినీ కలుపుకుని ముందుకెళ్లాలని నాయకులకు సూచించారు. ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని ఈ నెల 25న నిర్వహించాలని పిలుపునిచ్చారు.

వికలాంగుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా?
బీజేపీ ఎంపీ అరవింద్‌కు ముత్తినేని సవాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందంటూ బీజేపీ ఎంపీ అరవింద్ చేసిన వ్యాఖ్యలను వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వికలాంగుల సంక్షేమంపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి ఏం చేసిందో కూడా చర్చిద్దామని పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. పదేండ్లలో కేంద్రంలో అధికారంలోని బీజేపీ సర్కారు వారికి ఎంత అన్యాయం చేసిందో ఆధారాలతోసహా చూపిస్తానని స్పష్టం చేశారు. ఇప్పటివరకు కేంద్రం వికలాంగులకు కేవలం రూ. 300 పెన్షన్ ఇస్తున్నదనీ, రాష్ట్ర ప్రభుత్వం మూడువేలు ఇస్తున్నదని తెలిపారు. వారికి పెన్షన్ పెంచాలంటూ కేంద్రాన్ని అడిగే దమ్ముందా? అని ప్రశ్నించారు. వికలాంగుల హక్కుల చట్టం-2016ను కేంద్రం పూర్తిగా తుంగలో తొక్కిందని విమర్శించారు. దేశ చరిత్రలోనే వికలాంగులకు 40శాతం వైకల్యం ఉన్నా...ఉచిత పరికరాలను (ట్రై మోటారైజ్డ్ స్కూటరు, ఇతరత్రా పరికరాలు) అందించేలా ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తు చేశారు. వికలాంగులను వికలాంగులు పెండ్లి చేసుకుంటే, లక్ష రూపాయల అదనపు ప్రోత్సాహకం ఇస్తున్నట్టు తెలిపారు. అరవింద్‌కు దమ్ముంటే ఈ పథకాలను బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలుచేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు నేషనల్ ట్రస్ట్‌కు చైర్మెన్, వికలాంగుల చట్టానికి కమిషనర్‌ను నియమించలేదని విమర్శించారు. కేంద్ర సర్వీస్ ఉద్యోగాలకి వికలాంగులు పనికిరారంటూ బీజేపీ చట్టం చేసిన విషయాన్ని అరవింద్‌కు గుర్తు చేశారు. వికలాంగుల హక్కుల చట్టం సెక్షన్ 89, 92, 93లను ఎత్తేయడానికి ప్రయత్నం చేసిందని విమర్శించారు. చివరకు ఎంపీల నిధులను కూడా వారి కోసం ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకో మానసిక వికలాంగుల కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సి ఉన్న దాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో టీపీసీసీ వికలాంగుల విభాగం స్టేట్ జనరల్ సెక్రటరీ చారి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దేశగాని సతీశ్‌గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సిరిగిరి రజినీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్యపాగ సురేష్, నాయకులు పరమేష్, జోకు స్వామి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం
అది ప్రతిఒక్కరి జీవితంలోనూ భాగస్వామ్యం కావాలి
ఎల్బీ స్టేడియంలో జరిగిన యోగా కౌంట్‌డౌన్ వేడుకల్లో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. అది ప్రతి ఒక్కరి జీవితంలోనూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. యోగా దినోత్సవం శనివారం జరుగనున్న నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో యోగా 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలను నిర్వహించారు. అందులో మాజీ రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీ ఈటల రాజేందర్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, బీజేపీ జాతీయ నేత ఖుష్బూ, సినీ నటులు సాయి దుర్గాతేజ్, తేజా సజ్జ, మీనాక్షి చౌదరి, తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. యోగ ఆవశ్యకత గురించి చెప్పారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన అద్భుత బహుమతి యోగా అని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 200 దేశాలు, ఆ దేశాధినేతలు, ఆ దేశాల ప్రభుత్వాల ఆధ్వర్యంలో యోగాను గుర్తించి, ఆచరిస్తున్నారని గుర్తుచేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన అంశమని చెప్పారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం విశాఖ పట్నంలో ఐదు లక్షల మందితో కలిసి యోగాలో పాల్గొనబోతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. యోగానే ప్రథమ డాక్టర్ అనీ, సర్వరోగ నివారిణి అని నొక్కి చెప్పారు. యోగా పాటించినట్లయితే జీవితంలో మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. యోగాను ప్రతిఒక్కరూ ఆచరించాలని కోరారు.

INDIAN INSTITUTE OF INSURANCE SURVEYORS AND LOSS ASSESSORS
CIN: U80902TG2005NPL047675
Registered Office: 6-1-73, Office No. 104 & 106, First Floor, Saeed Plaza, LakdiKaPul Hyderabad-500004, Telangana, India.E-mail: admin@iiisla.co.in Website: http://www.iiisla.co.in/Tel: 040-23261072, 23261073

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీ యొక్క 16వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) **(సి.పి.నెం.41/241/హెచ్‌డిబి/2024 క్రింద గౌరవ ఎన్‌సిఎల్టీ, హైదరాబాద్ దీని తేది12.06.2025నాటి ఉత్తర్వు ప్రకారం)** శుక్రవారం జూలై 11, 2025 మ.03:30 గంటలకు హోటల్ అబోడ్, 6-1-74, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పక్కన, అంబేద్కర్ కాలనీ, లక్డికాపూల్, హైదరాబాద్, తెలంగాణ-500004, ఇండియాలో నిర్వహించబడును.
కంపెనీకి కొత్త చట్టబద్ధమైన ఆడిటర్‌ను నియమించడానికి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు నియమించడానికి ప్రత్యేక వ్యాపారంతోపాటుగా ఏజిఎం నోటీసు మరియు 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ప్రొవిజనల్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్ & కంపెనీలో ఇ-మెయిల్ అడ్రస్‌లను నమోదుచేసుకున్న కంపెనీ సభ్యులందరికీ ఇ-మెయిల్ ద్వారా మాత్రమే పంపబడుతుంది. ఎలక్ట్రానిక్ నోటీసు డిస్పాచ్ సోమవారం 23 జూన్, 2025 నాటికి పూర్తవుతుంది మరియు కంపెనీ వెబ్‌సైట్: https://www.iisla.co.in/ లో కూడా అందుబాటులో ఉంటుంది. సభ్యులు 16వ ఏజిఎం నోటీసును జాగ్రత్తగా చదివి వార్షిక సర్వసభ్య సమావేశంలో పాల్గొనవలసిందిగా అభ్యర్థించబడింది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ సర్వేయర్స్ అండ్ లాస్ అసెసర్స్
ప్రదేశం: హైదరాబాద్ సం/- సంతోష్ రాజన్న
తేదీ: 20 జూన్, 2025 DIN: 09469380

తెలంగాణ ప్రభుత్వం
GHMC గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.14/ఇఇ-30/ఎస్‌డిజెడ్/జిహెచ్ఎంసి/2025-26 తేది: 20.06.2025
ఈవెంట్ల వివరాలు దిగువ విధంగా ఉన్నాయి. **పని పేరు:** 1) 600 ఎంఎం దయాఆర్‌సిసి పైప్ లైన్-2 వేయుట, పనులు, 2) స్టోర్ వాటర్ పైప్ డ్రెన్-1 పని నిర్మాణం, 3) ఇన్‌ల్యాండ్ డెవలప్‌మెంట్-4 పనులు. **అంచనా మొత్తం లక్షల్లో:** రూ.230.30 లక్షలు. బిడ్ పత్రం డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ& సమయం/ బిడ్ సమర్పించు ముగింపు తేదీ& సమయం: 23.06.2025 మ.12.00 గం.ల నుండి 01.07.2025 మ.12.0గం.లు. అధికారి పేరు & చిరునామా సెల్ నెం: ఇఇ, సర్కిల్-30, జిహెచ్ఎంసి, సికింద్రాబాద్, సెల్ నెం.7331181426/ 7995468066. సంబంధిత అధికారి చిరునామా: శ్రీ సుబ్రమణ్య ఎస్‌విఆర్ఎన్ఆర్‌డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-30, బేగంపేట్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
DIPR R.O.No.3918-PP/CL/ADVT/1/2025-26, Dt: 20-06-2025 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సర్కిల్-30, బేగంపేట్.

TSIIC EMPLOYEES HOUSE BUILDING MUTUALLY AIDED CO-OPERATIVE SOCIETY LTD., HYDERABAD. TELANGANA STATE
Regd No TS/DCO/Hyd/MACS/2017/09 - Housing
Regd. Office H.No. 6-4-481/10/A/1, 1st Floor,Krishna Nagar Colony, Opp. Gandhi Hospital, Musheerabad, Hyderabad - 500 080.

ELECTION NOTICE

Detailed Programme **Date :20-06-2025**

DATE	TIME	PROGRAMME	PLACE/Address
11-07-2025 & 12-07-2025	11.00 am to 3.00 pm	Issue of Nomination Forms for the post of 3 Board of directors.	H.No.6-4-481/10/A/1, 1st Floor, Krishna Nagar Colony, Opp. Gandhi Hospital, Musheerabad, Hyderabad-80
14-07-2025	11. am to 3.00 pm	Receipt of nomination forms for post of 3 board of Directors	-do-
15-07-2025	11.00 am to 3.00 pm	Scrutiny of Nominations	-do -
16-07-2025	11.00 am to 3.00 pm	Withdrawal of nominations	-do-
17-07-2025	After 5.00 pm	Publication of Final List of valid nominations and allotment of symbols	-do-
19-07-2025	10.00 am to 3.00 pm	Polling	-do-
19-07-2025	After 3.30 pm	Counting and declaration of results	-do-
19-07-2025	From 8.00 pm	Elections of Office Bearers	-do-

Sd/- Election Officer

ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్
(గతంలో OAIS ఆటో ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా తెలిసినది)
(ఓరిక్స్ ఆటో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క సబ్సిడరీ)
రిజిస్టర్డు ఆఫీసు: ప్లాట్ నెం.94, మరోల్ కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంధేరి-కుర్ల రోడ్, అంధేరి (ఇ), ముంబయి-400059.
Tel.: +91 22 2859 5093 / 6707 0100 | Fax: + 91 22 2852 8549
Email: info@orixindia.com | www.orixindia.com | CIN: U74900MH2006PLC163937

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ & నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌కు వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి &సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదీల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణం రకం	రుణగ్రహీతల పేరు	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం	నోటీసు తేది
1	LN0000000016116	ఎస్ఎంఇ సెక్యూర్డ్ లోన్	1) జల కృష్ణ కన్న 2) జల కృష్ణ కన్న (లేట్ జయశ్రీ జె యొక్క చట్టపరమైన వారసుడు అందుబాటులో ఉన్నా) 3) బాబా డారీ ఫామ్	INR 1,17,01,155.44/-	19.06.2025
సెక్యూర్డ్ ఆస్తి వివరాలు: మారేడ్‌పల్లి పైగా, 108 బజార్ రోడ్, ఇషాక్ కాలనీ మరియు ఏఓసి గేట్ పక్కన, సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని సర్వే నెం.లు 30, 31 & 32లోని 274 చ.గ.లు లేదా 229.06 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు కలిగియున్న ప్లాట్ నెం.62 మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** 30'-0"వెడల్పు రోడ్డు, **పడమర:** ఇంటి నెం.ప్లాట్ నెం.47, **ఉత్తరం:** ఇంటి నెం.ప్లాట్ నెం.61, **దక్షిణం:** ప్లాట్ నెం.63లో ఇల్లు,					

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధితతేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలంచెందినచో, క్రింది సంతకందారు ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ వారికి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

తేది: 19-06-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ ఓరిక్స్ లీజింగ్ & ఫైనాన్సియల్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్

Coromandel murugappa

COROMANDEL INTERNATIONAL LIMITED
Regd. Office: "Coromandel House", 1-2-10, Sardar Patel Road, Secunderabad - 500003 **CIN:** L24120TG1961PLC000892;
E-mail ID: investorsgrievance@coromandel.murugappa.com **web:** www.coromandel.biz **Tel No.:** 040-66997000 **Fax:** 040-27844117

ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ వివరించినట్లుగా దిగువ పేర్కొన్న షేర్‌హోల్డర్లు వారి షేర్ సర్టిఫికేట్లు పోయినట్లుగా రిపోర్టు చేశారు మరియు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్ల జారీ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

క్ర. సం	ఫోలియో నెం.	షేర్‌హోల్డర్ పేరు	సర్టిఫికేట్ నెం.లు	వరుస సంఖ్యలు		వాటాల సంఖ్య
1	CFL136464	రాజగోపాలన్ రామమూర్తి & లక్ష్మి రామమూర్తి	20501	10586095	10586394	300
2	CFL114160	హాకీం ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్	7709	4340803	4343256	2454

పై పేర్కొన్న షేర్ సర్టిఫికేట్లతో ఏదేని రూపంలో లావాదేవీలు జరపరాదని లేదా కొనుగోలు చేయరాదని ఇందుమూలంగా ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది. సదరు వాటాలపై క్లెయింలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి(లు), ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొనబడిన చిరునామా వద్ద కంపెనీకి సదరు క్లెయింలను దాఖలు చేయాలి, విఫలం చెందినచో పైన పేర్కొనబడిన సదరు హక్కుదారుల పేరున ధృవీకరణ లేఖల జారీకి కంపెనీ ముందుకు సాగుతుంది మరియు క్లెయిం చేయని డివిడెండ్, ఏదైనా ఉంటే, ఏదేని తదుపరి నోటీసు లేకుండా వారికి చెల్లించబడును.

పైన పేర్కొన్న ఈక్విటీ షేర్ల కొరకు డూప్లికేట్ షేర్ సర్టిఫికేట్‌కు బదులుగా కన్ఫర్మేషన్ లెటర్ జారీ చేయడం వల్ల కలిగే ఏదైనా నష్టానికి లేదా ఏదైనా క్లెయిమ్‌లకు కంపెనీ ఎవరికీ బాధ్యత వహించదు.

For Coromandel International Limited
బి.షణ్ముగ సుందరం
ప్రదేశం: సికింద్రాబాద్ కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్
తేది: 20 జూన్, 2025

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013. బ్రాంచ్ చిరునామా: డోర్ నెం.54-15-4సి/1, 5వ అంతస్తు, అరికె గ్యాలరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1)తో పాటు చదవదగిన రూల్ 8(6) క్రింద)
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)తో పాటుగా రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద 30 రోజులకు స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత మరియు/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (TCHFL)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఎలాంటి రికోర్స్ లేకుండా" 22-07-2025 తేదీన** విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరుసెక్యూర్డ్ అసెట్/ఆస్తిని **ఇ-వేలం ద్వారా సదరు 22-07-2025న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా:**టాటాక్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**, డోర్ నెం.54- 15-4సి/1, 5వ అంతస్తు, అరికె గ్యాలరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **21-07-2025న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.**
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	బకాయి ఉన్న మొత్తం
1.	TCHIN0453 0001001963 29, 9114317 & 9440567	ప్రశాంత్ వ్యాస్, షీతా వ్యాస్	**TCHIN0453000100196329** లోన్ అకౌంట్ నెం. ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.512163/- **9114317** లోన్ అకౌంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.1554026/- **9440567** లోన్ అకౌంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.415843/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.2482032/- & 23-11-2023	రూ. 43,47,000/- (రూపాయలు నలభై మూడు లక్షల నలభై ఏడు వేలు మాత్రమే)	రూ. 4,34,700/- (రూపాయలు నాలుగు లక్షల ముప్పై నాలుగు వేల ఏడు వందలు మాత్రమే)	భౌతికంగా	**TCHIN0453000100196329** అగ్రిమెంట్ నెం. ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.659772/- **9114317** అగ్రిమెంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.1973469/- **9440567**అగ్రిమెంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.568735/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.3201976/- & 11-06-2025
స్థిరాస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన ఫ్లాట్ నెం.804బి, ఐదో అంతస్తు, బ్లాక్ నెం.డి, విస్తీర్ణం 746చ.అ. నిర్మిత విస్తీర్ణం 220చ.అ. కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్ కోసం కేటాయించబడిన స్లాట్ నెం.సి2ఎల్3, విస్తీర్ణం 120చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 24.1చ.గ. మొత్తం విస్తీర్ణం 17,709.5చ.మీ.(4.38ఎ.)'స్లెండర్' భవనం, సర్వే నెం.157(పి)గాజులరామారం గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం& మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా, శ్రీ ప్రశాంత్ వ్యాస్ పేరిట ఉన్న ఆస్తి యొక్క సేల్ డీడ్ నెం.10569/2012 మరియు హద్దులు: మొత్తం స్థలం యొక్క హద్దులు: (విస్తీర్ణం 17,709.5చ.అ. 4.38ఎ.) ఉత్తరం: సర్వే నెం.157(పి)లోని స్థలం, దక్షిణం:ప్రస్తుతమున్న రోడ్డు మరియు సర్వే నెం.157(పి)లోని స్థలం, తూర్పు:సర్వే నెం.158(పి)లోని స్థలం మరియు 159(పి) మరియు పడమర:సర్వే నెం.157(పి)లోని స్థలం. ఫ్లాట్ నెం.804బి ఎనిమిదో అంతస్తు యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.804ఎ, దక్షిణం: ఓపెన్ టుస్కై, తూర్పు:కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. ఫ్లాట్ యొక్క హక్కులు పైన పేర్కొన్న విధంగా ఉన్నవి మరియు మొత్తం విస్తీర్ణం 17,709.5చ.అ. (4.38ఎకరాలు)అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 24.1చ.గ. నిర్మాణంతో పాటుగా పేర్కొనబడినవి.							
2.	TCHHL0831 0001001959 21 & TCHIN08310 0010019638 7	శ్రీ డొక్కా రాజీవ్, శ్రీమతి శైలజ డొక్కా	**TCHIN0831000100196387** అగ్రిమెంట్ నెం. ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.1,67,639/- **TCHHL0831000100195921** అగ్రిమెంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.39,33,336/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.41,00,975/- & 19-06-2024	రూ. 49,11,000/- -(రూపాయలు నలభై తొమ్మిది లక్షలపదకొండు వేలు మాత్రమే)	రూ. 4,91,000/- -(రూపాయలు నాలుగు లక్షల తొంభై ఒకటి వేలు మాత్రమే)	భౌతికంగా	**TCHIN0831000100196387** అగ్రిమెంట్ నెం. ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.195738/- **TCHHL0831000100195921** అగ్రిమెంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.4424672/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.4620410/- & 11-06-2025
స్థిరాస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి పాక్షికంగా నిర్మాణం పూర్తయిన నివాసం, దీని యొక్క ఫ్లింత్ ఏరియా 1200.00చ.అ. (జి+1ఫ్లోర్), ఫ్లాట్ నెం.32/పార్ట్(సౌత్ వెస్ట్ పార్ట్), విస్తీర్ణం 71.11చ.గ. లేదా 59.44చ.మీ.(మొత్తం విస్తీర్ణం 300చ.గ.) సర్వే నెం.313/2& 314/2, బ్లాక్ నెం.7, సుభాష్ నగర్,జీడిమెట్ల గ్రామం, కుతుబుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సదరు ఆస్తి శ్రీ డొక్కా రాజీవ్ మరియు శైలజ డొక్కా పేరిట రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7118/2023 వద్ద ఉన్నది మరియుహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.32/పార్ట్,దక్షిణం: 20'వెడల్పు రోడ్డు, తూర్పు:5' వీధి, పడమర:ఫ్లాట్ నెం.33							
3.	TCHHL0831 0001002884 92 & TCHIN08310 0010028978 4	శ్రీ కె.నాగేశ్వర రావు, శ్రీమతి కంభంపాటి రమాదేవి	**TCHHL0831000100288492** అగ్రిమెంట్ నెం. ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.49,98,424/- **TCHIN0831000100289784** అగ్రిమెంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.5,96,156/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.55,94,580/- & 07-02-2025	రూ. 61,50,000/- (రూపాయలు అరవై ఒకటి లక్షల యాభై వేలు మాత్రమే)	రూ. 6,15,000/- (రూపాయలు ఆరు లక్షల పదిహేను వేలు మాత్రమే)	భౌతికంగా	**TCHHL0831000100288492** అగ్రిమెంట్ నెం. ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.5188226/- **TCHIN0831000100289784** అగ్రిమెంట్ నెంబర్ ద్వారా తమరు బకాయి ఉన్న మొత్తం రూ.623018/- మొత్తం కలుపుకొని బకాయి ఉన్న మొత్తం రూ.5811244/- & 11-06-2025
స్థిరాస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి ఖాళీ స్థలం యొక్క ప్లాట్ నెం.43, విస్తీర్ణం 267.00చ.గ. లేదా 223.33చ.మీ. సర్వే నెం.120(పార్ట్), పెద్ద అంబర్‌పేట్ గ్రామం, అబ్దుల్లాపూర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్: ఎస్ఆర్ఓ పెద్ద అంబర్‌పేట్, సదరు ఆస్తి కంబంపాటి నాగేశ్వర రావు, రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ నెం.2077/2024, హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.40, పడమర:15 వెడల్పు రోడ్డు, ఉత్తరం:26 వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.42.							

వేలం వద్ద, సర్వజనులను వ్యక్తిగతంగా వారి బిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:
గమనిక: ఆస్తుల యొక్క ఇ-వేలం అనునది **22.07.2025న మ.2.00గం.లు నుండి మ.3.00గం.ల మధ్య ప్రతి 5నిమిషాల పరిమిత పొడిగింపుతో** పోర్టల్: https://bankauctions.in/ ద్వారా **చేపట్టబడును.**

నియమనిబంధనలు: 1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు ఉంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2)** స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. **3)** బిడ్ పెంపుదల మొత్తం: **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే). 4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్‌అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున **బ్రాంచ్ చిరునామా** వద్ద చెల్లుబాటు అయ్యేట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. నెఫ్ట్/ఆర్‌టిజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ఇఎండి చెల్లింపునకు సంబంధించి దయచేసి అధీకృత అధికారిని సంప్రదించాలి. **5)** సఫలీకృత బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్ ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపి వేయబడుతుంది/ వాయిదా వేయబడుతుంది. **7)** ముందస్తు అనుమతితో స్థిరాస్తి పరిశీలించుట **15.07.2025న ఉ.11.00గం.ల నుండి సా.5.00గం.ల** మధ్య చేయవచ్చును. **8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి వుంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తుచేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవుదినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌**చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: నిల్. ఆస్తికి పంపబడిన ఏవేని క్లెయింలను మరియు దీని స్వభావం పైఏవేని ఇతర తెలిసిన వివరాలు & విలువ: పై టేబుల్ ప్రకారం, ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటీ బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాలి. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605ఎ, 6వ అంతు, మైత్రి వనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, ఇ-మెయిల్:**info@bankauctions.in **మరియు మనిష్ బన్సాల్, ఇ-మెయిల్ ఐడి:**Manish.Bansal@tatacapital.com, **అధీకృత అధికారి మొబైల్ నెంబర్: 8588983696. దయచేసి తమరి యొక్క సందేహాలను వాట్సాప్ నెంబర్ 9999078669 వద్ద సంప్రదించగలరు. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: https://surl.li/skdkfdz లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15) దయచేసి లింక్:** https://www.tatacapital.com/property-disposal.htmlను కూడా దర్శించండి.
దయచేసి గమనించండి: ఈ ఆస్తి అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్టనర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు& విచారణకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి,
తేది:21-06-2025 టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

DODLA DAIRY LIMITED
CIN: L15209TG1995PLC020324
(Scan this QR Code to view the Annual Reports)
Regd.Office: # 8-2-293/82/A, 270/Q, Road No 10-C, Jubilee Hills, Hyderabad - 500 033, Telangana, India.
Tel: 040-4546 7777, Fax: 040-4546 7788 | www.dodladairy.com, E-mail: cs@dodladairy.com

30వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా **ప్రకటన** ఇవ్వడమేమనగా ఏజియం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార లావాదేవీల నిర్వహణకు దొడ్ల డైరీ లిమిటెడ్ ("కంపెనీ") యొక్క **30వ వార్షిక సర్వసభ్య సమావేశం** ("ఏజిఎం") వీడియో కాన్ఫరెన్స్ ("వీసి")/ ఇతర దృశ్య శ్రవణ మాధ్యమాలు ("ఓఏవిఎం") ద్వారా సోమవారం, **14 జులై, 2025న ఉ.11:00గం.లకు** (ఐఎస్టీ) నిర్వహించబడును, ఇది కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.09/2024 తేది.19 సెప్టెంబర్, 2024 మరియు సెబీ (ఇకమీదట వీటిని ఉమ్మడిగా సర్క్యులర్‌గా పేర్కొనబడును)ద్వారా జారీచేసిన సెబీ/హెచ్ఓ/సిఎఫ్‌డి/సిఎఫ్‌డి-పిఒడి-2/పి/సిఐఆర్/2024/133, తేది.03అక్టోబర్, 2024 మరియు ఈ విషయంలో ఇతర వర్తించు సర్క్యులర్స్ అనుసరించి ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన సర్క్యులర్స్ అనుసరించి ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎం నిర్వహించుటకు కంపెనీలకు అనుమతించబడతాయి.

ఎంసిఏ సర్క్యులర్స్ మరియు సెబీ సర్క్యులర్లను అనుసరించి కంపెనీ /డిపాజిటరీ పార్టిసిపెంట్స్ /కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్) వద్ద ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకున్న సభ్యులకు కంపెనీ జూన్ 20, 2025న ఏజిఎం నోటీసు & వార్షిక నివేదిక 2024-25 యొక్క ఎలక్ట్రానిక్ కాపీలను ఇమెయిల్ ద్వారా పంపింది. సభ్యులు గమనించాల్సిందేమనగా ఏజియం నోటీసు మరియు 2024-25 యొక్క వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.dodladairy.com, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("ఆర్‌టిఏ") అనగా https://evoting.kfintech.com/ బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్: www.nseindia.com నందు కూడా అందుబాటులో ఉంటాయి. వార్షిక నివేదిక యొక్క భౌతిక కాపీలను పంపాల్సిన అవసరం లేదు. అయితే, వార్షిక నివేదిక 2024-25 యొక్క భౌతిక కాపీలు ప్రత్యేకంగా అభ్యర్థించే సభ్యులకు పంపబడతాయి.

తదుపరిగా, రెగ్యులేషన్ 36(1) (బి) సెబీ(ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 ప్రకారం, 2024-25తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి వార్షిక నివేదికను యాక్సెస్ చేయడానికి వెబ్-లింక్ మరియు క్యూఆర్ కోడ్‌ను అందించే లేఖను కంపెనీ/డిపి లతో తమ ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకోని వాటాదారులకు పంపుతున్నారు.

ఏజిఎం నోటీసులో సూచించబడిన అన్ని పత్రాలు సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధిలో మరియు "30వ ఏజిఎం"లో https://evoting.kfintech.com వద్ద ఉన్న కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ప్లాట్‌ఫామ్ ద్వారా తనిఖీ కోసం అందుబాటులో ఉంటాయి."
కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని నియమం 20తో చదవగల చట్టంలోని సెక్షన్ 108, ఎప్పటికప్పుడు సవరించబడిన సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్ లోని రెగ్యులేషన్ 44 మరియు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా జారీచేసిన సెక్రటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ (ఎస్ఎస్-2) ప్రకారం, సభ్యులకు కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ అందించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ (ఇ-ఓటింగ్) ఉపయోగించి ఏజిఎం నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఓటు వేసే సౌకర్యం కల్పించబడింది. సభ్యుల ఓటింగ్ హక్కులు జూలై 07, 2025 ("కటాఫ్ తేది) నాటికి కంపెనీ చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారు కలిగిఉన్న ఈక్విటీ షేర్లకు అనులోమానుపాతంలో ఉంటాయి.

ఏజిఎం నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఓటు వేయడానికి కంపెనీ తన సభ్యులందరికీ రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యాన్ని ("రిమోట్ ఇ-ఓటింగ్") అందిస్తోంది. సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం లేదా ఏజిఎం సమయంలో ఇ-ఓటింగ్ ఉపయోగించి ఏదైనా తీర్మానంపై ఓటు వేసే అవకాశం ఉంది. ఏజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్/ఓటింగ్ కోసం వివరణాత్మక విధానం ఏజిఎం నోటీసులో ఇవ్వబడినది. రిమోట్ ఇ-ఓటింగ్ వ్యవధి జూలై 11, 2025న ఉ.9.00 గంటల (ఐఎస్టీ) నుండి ప్రారంభై జూలై 13,2025న సా.5.00 గంటల (ఐఎస్టీకి) వరకుఉంటుంది. ఆ తర్వాత కెఫిన్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడును. ఏజిఎంకి ముందు తీర్మానాలపై రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేసిన సభ్యులు వీసి/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకి హాజరు కావచ్చు/పాల్గొనవచ్చు కానీ సదరు తీర్మానాలపై మళ్ళీ ఓటు వేసే అర్హత ఉండదు.

రికార్డు తేది మరియు డివిడెండ్: 19 మే 2025న జరిగిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేరుకు రూ.2 చొప్పున తుది డివిడెండ్‌ను సిఫార్సు చేసింది. 30వ ఏజిఎంలో ఆమోదించబడిన తుది డివిడెండ్ చెల్లింపు ప్రయోజనం కోసం రికార్డ్ తేదీని జూలై 07, 2025గా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపుపై టిడిఎస్ సంబంధిత సూచనల కోసం, సభ్యులు దయచేసి ఏజిఎం నోటీసుకు అనుబంధాన్ని చూడవచ్చు.

డీమెటీరియలైజ్డ్ మోడ్‌లో సెక్యూరిటీలను కలిగిఉన్న మరియు కంపెనీ వాటాలను పొంది, నోటీసు పంపిన తర్వాత కంపెనీ సభ్యుడిగా మారిన వ్యక్తిగత వాటాదారులు మరియు కటాఫ్ తేదీ నాటికి వాటాలను కలిగిఉన్నవారు ఏజిఎం నోటీసులో పేర్కొన్న దశలను అనుసరించవచ్చు.

ఏజిఎంలో ఇ-ఓటింగ్ ప్రక్రియను అలాగే ఇ-ఓటింగ్‌ను నిష్పాక్షికంగా మరియు పారదర్శకంగా పరిశీలించడానికి స్క్రూటినైజర్‌గా మెసర్స్ ఎంఎన్ఎం అసోసియేట్స్, శ్రీమతి శ్రీదేవి మాదటి (ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ (మెంబర్‌షిప్ నెం.ఎఫ్6476 మరియు సిపి నెం.11694) ప్రాతినిధ్యం వహిస్తున్న కంపెనీ సెక్రటరీలను బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.

ఇ-ఓటింగ్‌కు సంబంధించిన వివరాల కోసం, దయచేసి ఏజిఎం నోటీసును చూడండి. ఇ-ఓటింగ్‌కు సంబంధించి మీకు ఏవైనా ప్రశ్నలుఉంటే, సభ్యులు తరచుగా అడిగే ప్రశ్నలు (ఎఫ్ఏక్యూలు) మరియు https://evoting.kfintech.com (కెఫిన్‌టెక్ వెబ్‌సైట్) యొక్క డౌన్‌లోడ్ విభాగంలో అందుబాటులో ఉన్న ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్‌ను చూడవచ్చు లేదా evoting@kfintech.com/ einward.ris@kfintech.com ని సంప్రదించవచ్చు లేదా కెఫిన్‌టెక్ యొక్క టోల్ ఫ్రీ నెం: 1800 309 4001 పై కాల్ చేయవచ్చు.

దొడ్ల డైరీ లిమిటెడ్ కొరకు
సం/-
ప్రదేశం : హైదరాబాద్
తేది: 20 జూన్, 2025 **దొడ్ల సునీల్ రెడ్డి**, మేనేజింగ్ డైరెక్టర్, డిఐఎన్: 00794889